అవగాహనకా ర్యక్రమంలో మాట్లాడుతున్నసీ ఐవిష్ణువర్ధన్‌రెడ్డి

సీసీకెమె రాలతో నేరాలు అదుపు

- సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి

చారకొండ, మార్చి 30 : సీసీ కెమెరాలతో నేరాలు అదుపులో ఉంటాయని సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తుర్కలపల్లిలో సీసీ కెమెరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఎంతో ఉపయోగపడుతాయన్నారు. గ్రామాల్లో జరిగే నేరాలను సీసీ కెమెరాలతో వెంటనే గుర్తించవచ్చాన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు సహకరించాలని కోరారు. రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్, హెచ్‌సీ శ్రీనివాసులు, పీసీ ఆంజనేయులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఆస్తిపన్ను వసూలు

కౌన్సిలర్‌భో జిరెడ్డి నుంచి ఆస్తిపన్నుచెకు ్కతీ సుకుంటున్నము న్సిపల్‌కమి షనర్

కల్వకుర్తి, మార్చి 30 : పట్టణంలోని శనివారం మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది ఆస్తిపన్ను వసూలు చేశారు. ఈ సందర్భంగా పెనాల్టీపై 90శాతం రాయితీ ఇస్తున్న నేపథ్యంతో గడువులోగా పన్నుచెల్లించి రాయితీ పొందాలన్నారు. ఈనెల 31వరకు ఆఖరిగడువు ఉందని, ఆలోపు చెల్లించాలని సూచించారు. బకాయిలున్న వారిఇండ్లకు సిబ్బందితో కలిసివెళ్లి బకాయిలను వసూలు చేశారు. వ్యాపారులు పన్ను చెల్లించడంతో పాటు ట్రేడ్ లైసెన్సులు పొందాలని సూచించారు. కమిషనర్ వెంట మేనేజర్ రాజకుమారి, ఆర్ఐ చంద్రయ్య ఉన్నారు.

నష్టపరిహారం అందజేత

బాధితుడికి నష్టపరిహారం చెక్కు అందజేస్తున్న ఎఫ్ఆర్‌వో వీరేశం

లింగాల, మార్చి 30: చిరుత దాడిలో గొర్రె మృత్యువాత పడగా బాధిత కాపరికి శనివారం అటవీశాఖ అధికారులు నష్ట పరిహారం అందజేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్‌వో విరేశం మాట్లాడుతూ మండలంలోని అవుసలికుంటకు చెందిన నాగరాజు గతేడాది డిసెంబర్ 31న తన గొర్రెల మందను గ్రామ సమీపంలోని పెద్దగుట్ట పైకిమేతకు తీసుకెళ్లగా మందపై చిరుత దాడి చేసి ఒక గొర్రెను చంపేసింది. బాధిత కాపరి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఘటనస్థలాన్ని చేరుకొని పంచనామి నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశామన్నారు. దీంతో బాధితుడు నాగరాజుకు రూ.8వేలు నష్ట పరిహారం మంజూరు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో బీట్ అధికారి ఖాదర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

అడవిపందుల దాడిలో జొన్నపంట ధ్వంసం

జొన్నప ంటనుప రిశీలిస్తున్నఅట వీశాఖఅధి కారులు

అమ్రాబాద్, మార్చి 30: అడవి పందులు దాడిలో జొన్న పంట పూర్తిగా ధ్వంసమైన ఘటన మండలంలోని మన్ననూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకున్నది. బాధిత రైతుల సమాచారంతో అటవీశాఖ అధికారులు పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా పరిహారం అందించాలని అటవీశాఖ అధికారులను కోరగా వారు ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తామన్నారు.

విద్యా హక్కు చట్టం అమలుపై ప్రభుత్వాల నిర్లక్ష్యం

విలేకరులతో మాట్లాడుతున్న టీఎండీజి ల్లా అధ్యక్షుడు దేవని కుమార్‌మాదిగ

కొల్లాపూర్, మార్చి 30: విద్యాహక్కు చట్టం అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్‌మాదిగ ఆరోపించారు. శనివారం ఆయన సంఘం నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ విద్యార్థులకు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కాలేజీల్లో డబ్బులున్న వారికే విద్య అందుతుందని అణగారినవర్గాల పిల్లలకు అందకపోవడం బాధకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలుచేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉన్నతవిద్య అందేలా చర్యలుతీసుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ Experienced Supervisors Needed.
1 year of Waterproofing Experience Required. Contact: Jaya Bharathi Constructions at 8790508663.
NT-10287-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

'పది' పరీక్షలు ప్రశాంతం

నాగర్‌కర్నూల్, మార్చి 30: ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా 10,535 మంది విద్యార్థులకు 59 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు పకడ్బందీగా పరీక్షలను నిర్వహించారు. గతంలో ఒక్కోసబ్జెక్టుకు రెండేసి పేపర్లతో పరీక్ష రాయాల్సి ఉండడంతో పరీక్షలు పూర్తి కావడానికి కనీసం నెలరోజులు పట్టేది. కాగా ఈసారి ప్రతిసబ్జెక్టును ఒకేపేపర్‌కు కుదించడంతో రెండు వారాల్లోపే పరీక్షలు ముగియడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

నాగర్‌కర్నూల్‌లో పరీక్ష అనంతరం విజయసంకేతం చూపిస్తున్న విద్యార్థినులు

కల్వకుర్తిలో పరీక్ష అనంతరం బైబై చెప్పుకొంటున్నవిద్యా ్యర్థినులు

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, మార్చి 30 : కల్వకుర్తి పట్టణం, మండలంలోని శనివా రం పదోతరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. శనివారం పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జెడ్పీబాలికల ఉన్నత పాఠశాల, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, జేపీనగర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, మహాత్మాజ్యోతిబాపూలే బీసీబాలికల వికాస్, శ్రీ చైతన్య పాఠశాలలో నిర్మల పాఠశాలలతోపాటు మండలంలోని మార్చాలలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో ని ఎనిమిది కేంద్రాల్లో గణిత పరీక్షకు 1,741 మంది విద్యార్థులకు గానూ 8మంది గైర్హాజరు కాగా 1,733 హాజరైనట్లు ఎంఈవో బాసూనాయక్ పేర్కొన్నారు. శనివారంతో పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు సంతోషంగా కేరింతలు కొడుతూ విద్యార్థినులు బయటకువచ్చారు.

లింగాల మండలంలో..

లింగాల,మార్చి 30 : మండలంలో పది పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం 279 మంది విద్యార్థులకు గానూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 111 మంది, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 168మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్లు రాంసింగ్, నరేందర్‌రెడ్డి తెలిపారు. రెండు కేంద్రాల్లో విద్యార్థులెవ్వరూ గైర్హాజరు కాలేదని వారు తెలిపారు. పరీక్షా సమయంలో ఆయా కేంద్రాల చూట్టూ ఎలాంటి అవాంచనీయ ఘటనలు కాకుండా ఎస్సై జగన్‌మోహన్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వంగూరులో..

వంగూరు, మార్చి 30 : ఈనెల 18న ప్రారంభమైన పది పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 240 మంది విద్యార్థులకు మండల కేంద్రంలోని రెండు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఒక్కోపరీక్ష కేంద్రాలో 120 మంది విద్యార్థుల చొప్పున రెండు కేంద్రాల్లో ప్రతి పరీక్షకు మొత్తం విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి నిర్వహించారు. శనివారం పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఎంతో సంతోషంగా పయనమయ్యారు.

చారకొండలో..

చారకొండ, మార్చి 30 : మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 18 నుంచి 30 వరకు నిర్వహించిన పది వార్షిక పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. అన్ని పరీ క్షలకు 202 మంది విద్యార్థులకు గానూ అం దరూ హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ జ హంగీర్ చెప్పారు.

లింగాలలో పరీక్ష రాసి కేంద్రం నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు

వంగూరులో ఆనందోత్సవంలో విద్యార్థులు

రోడ్డుకిరువైపులా కంపచెట్లు తొలగించరూ..!

- ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడం
- ప్రమాదాల బారిన పడుతున్నామని రైతుల ఆందోళన

తాడూరు, మార్చి 30 : మండలంలోని మేడిపూర్ గ్రామం నుంచి గుండూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరగడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని వాహనదారులు, రైతులు వాపోతున్నారు. కంపచెట్ల కొమ్మలు రోడ్డుపై వాలడంతో రైతులుఎద్దుల బండ్లు, వాహనాలవై పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా మారిందంటున్నారు. ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధిహామీ పథకంలోనైనా రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల చెట్లను తొలగించి రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లేలా చూడాలని సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంప చెట్లను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

మేడిపూర్ – గుండూరుర హదారి పక్కన పెరిగిన కంపచెట్లు

పోస్టల్‌బ్యాలెట్ వినియోగంపై సన్నద్ధం కావాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

నాగర్‌కర్నూల్, మార్చి 30: పార్లమెంట్ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగం తదితర అంశాలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులు సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుంచి కలెక్టర్లు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు పాల్గొన్నారు. సమీక్ష అనంతరం కలెక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలు–2024 నిర్వహణలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లోక్‌సభ ఎన్నికల విధుల్లో పాల్గొననున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఫారం–12ని వినియోగించుకోవాలన్నారు. ఇందుకు గాను సీఈవో కార్యాలయం వెబ్‌సైట్ వివరాలను ఎన్ఐసీ ద్వారా పొందుపరిచి పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి జిల్లా అధికారి తమ కార్యాలయ సిబ్బందితో సహా తమ వివరాలను పొందుపరిచే బాధ్యత కార్యాలయ అధికారి, నోడల్ అధికారిదేనన్నారు. సౌకర్యం గల సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒకరోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం చేస్తారన్నారు. ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని ఆదేశించారు. అలాగే ఫారం 6, ఫారం 7, ఫారం 8 అప్లికేషన్లు పెండింగ్‌లో లేకుండా నిర్ణీత గడువులోగా ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్నకలె క్టర్,అధి కారులు

చిన్నారులను ఆదుకోండి

తల్లీ తండ్రిని కోల్పోయినచి న్నారులు.

కోడేరు, మార్చి 30: ముక్కు పచ్చలారని వయస్సులో తల్లీ తండ్రిని కోల్పోయిన చిన్నారులను దాతలు ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. వారి కథనం మేరకు మండల కేంద్రానికి చెందిన వట్టెల శివ, పార్వతమ్మ దం పతులకు భాను(5)జ్యోత్స్న(2) ఇద్దరు సంతానం. కూలీపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా పిల్లలను అల్లారుముద్దుగా పెంచుకుంటున్నారు. ఏడాది కిందట కుటుంబ కలహాలతో పార్వతమ్మ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో కూలీపనులు చేస్తూ పిల్లలను పో షిస్తున్న శివ ఈనెల 28న గుండెపోటుతో మృతి చెందాడు. తల్లీ తం డ్రిని కోల్పోయిన చిన్నారుల బాధ్యత వృద్ధాప్యంలో ఉన్న నాన్నమ్మపై పడింది. దీంతో ఆమె చిన్నారులను ఎలా పోషించాలోనని దిక్కుతోచని పరిస్థితిలో పడింది. కాగా కొందరు గ్రామస్తులు, దాతలు తమవంతు ఆర్థికసాయం అందించారు. భవిష్యత్తులో వారిపోషణ, చదువులకోసం ప్రభుత్వం చేయూతనివ్వాలని కోరుతున్నారు.

ఆర్టీసీడిపో ఎస్సీ, ఎస్టీ కమిటీ ఎన్నిక

అచ్చంపేటటౌన్, మార్చి 30: అచ్చంపేట ఆర్టీసీ డిపో ఎస్సీ,ఎస్టీ కమిటీని శనివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటయ్య సుందర్ ప్రకటనలో తెలిపారు. డిపో అధ్యక్షుడుగా చిన్నయ, వర్కింగ్ ప్రసిడెంట్‌గా హరిచంద్రనాయక్, ప్రధాన కార్యదర్శిగా తిరుపతయ్య, ఉపాధ్యక్షులుగా నారాయణ, అంజనమ్మ, అర్జున్, కార్యదర్శులుగా రంజిత్‌కుమార్, ఊశన్న, వెంకటయ్య, ఆనంద్, లక్ష్మి, కోశాధికారి గా నారాయణ, ముఖ్య సలహాదారులుగా రత్నమ్మ, ఇందిరమ్మ, బాలస్వామి, మోహన్‌లాల్, కాశన్న, ఎంజీనాయక్, రాములు, చంద్రు, పర్వతాలును ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

నాయినోనిపల్లికి బస్సుసౌకర్యం కల్పించాలి

బల్మూరు, మార్చి 30: అచ్చంపేట ఆర్టీసీ డిపో నుంచి ప్రతి ఆదివారం పెద్దకొత్తపల్లి మండలం నాయినోనిపల్లి మైసమ్మ ఆలయం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు. అచ్చంపేట నుంచి కొండనాగుల, బల్మూరు, అనంతవరం, వివిధ గ్రామాల మీదుగా లింగాల వైపు నుంచి నాయినోనిపల్లి మైసమ్మ ఆలయానికి అధికసంఖ్యలో భక్తులు తరలివెళ్తుంటారని ఆయారూట్లలో బస్సుసౌకర్యం లేక మండల ఆయా గ్రామాల ప్రజలు లింగాలకు వెళ్లి అక్కడి నుంచి ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారన్నారు. గతంలో అచ్చంపేట డిపోకు చెందిన బస్సును లింగాల నుంచి మైసమ్మ ఆలయం వరకు నడుపేవారన్నారు. భక్తుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఆదివారం మైసమ్మ ఆలయం వరకు బస్సు నడిపించాలని మండల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

చిన్నారి గుండెకు రంధ్రం

- పేదరికంలో తల్లిదండ్రులు
- ఇప్పటికే రూ.2లక్షల ఖర్చు
- అపన్నహస్తం కోసం ఎదురుచూపు

అచ్చంపేట, మార్చి 30: చిన్నారి గుండె ఆపరేషన్ కోసం పూటగడవడమే కష్టంగా ఉన్న ఆ కుటుంబం అపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నది. నిరుపేద కుటుంబమైన అచ్చంపేట పట్టణానికి చెందిన ఉమామహేశ్వరి, రాఘవేందర్ దంపతులకు ముగ్గురు అమ్మాయిలు, కుమారుడు ఉన్నాడు. రాఘవేందర్ ప్రైవేట్ ట్యాక్సీ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పెద్దకుమార్తె ప్రగతి సాయినగర్ ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నది. నెల కిందట ప్రగతి అనారోగ్యంతో బాధపడుతుండగా అచ్చంపేటలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి గుండెకు రంధ్రం ఉందని చెప్పడంతో హైదరాబాద్‌లోని పలు దవాఖానల్లో వైద్య పరీక్షలు చేయించారు. గుండెకు రంధ్రం ఉందని ఆపరేషన్ చేయించాలని డాక్టర్లు చెప్పారని చిన్నారి తల్లిదండ్రులు తెలిపారు. ఇప్పటికే వైద్యఖర్చుల కోసం రూ.2లక్షలు ఖర్చు అయ్యిందని ఆపరేషన్‌కు దాదాపు రూ. 6లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారన్నారు. ఆపరేషన్‌కు కావాల్సిన డబ్బు లేక అంతా దేవుడిపై భారం వేశామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తులుంటేనైనా వాటిని అమ్మి కూతురును బతికుంచుకునే వారమన్నారు. దాతలు మందుకొచ్చి ఆదుకుంటే పాపను బతికించుకుంటామని తెలిపారు. ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

చికిత్స పొందుతున్న చిన్నారి ప్రగతి

ప్రత్యేకాధికారికి పంచాయతీ సిబ్బంది వినతి

బిజినేపల్లి, మార్చి 30: మండలంలోని పాలెం పంచాయతీ ప్రత్యేకాధికారి భాష, కార్యదర్శి చిన్న బీరయ్యకు శనివారం గ్రామ పంచాయతీ సి బ్బంది వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా అంజనాపూర్ పంచాయతీలో పని చేస్తున్న కార్మికుడు ప్రసాద్ అధికారుల ఒత్తిడి కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడన్నారు.కార్యక్రమంలో అమరేందర్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

నేటి నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

కొల్లాపూర్, మార్చి 30: ఉగాది పండుగ సందర్భంగా కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చౌటబట్లలో ఆదివారం నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్‌టోర్నమెంట్ నిర్వహిస్తునట్లు చౌటబట్ల యూత్ సభ్యులు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు అందజేయనున్నట్లు ఆర్గనైజర్లు బాలకృష్ణ, విష్ణు పేర్కొన్నారు.

గోసంరక్షణకు విరాళాలు అందజేత

కొల్లాపూర్, మార్చి 30: మండలంలోని రామాపురం వేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో గోశాలలోని మూగజీవాల సంరక్షణ కోసం శనివారం దాతలు విరాళాలు అందజేసినట్లు చంద్రయ్యయాదవ్ తెలిపారు. ఎన్నారై మైలారం వెంకటేశ్చారి రూ.50వేలు , కొల్లాపూర్‌కు చెందిన నరేందర్‌రెడ్డి రూ.5వేలు, శ్రీనివాస్‌గౌడ్ రూ.5వేలు, కృష్ణప్రసాద్ రూ.1,116, అంకిరావుపల్లికి చెందిన కల్పనారెడ్డి రూ.5వేలు అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బల్మూరు, మార్చి 30: మండలంలోని మహదేవ్‌పూర్ గ్రామంలో అదివారం ఉదయం 9నుంచి11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారులు సుధకార్, శ్రీనివాసులు శనివారం ప్రకటనలో తెలిపారు. వీధిలైట్ల వేయడం, విద్యుత్ సమస్యల పరిష్కారానికి సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

గెలుపు కోసం కృషి చేయాలి

- ఏఐసీసీ జాతీయ సమన్వయకర్త కొప్పుల రాజు

నాగర్‌కర్నూల్, మార్చి 30: వచ్చేపార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ నుంచి మల్లు రవి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఏఐసీసీ జాతీయ సమన్వయకర్త కొప్పుల రాజు కోరారు. జిల్లా కేంద్రంలోని సాయిగార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన నాగర్‌కర్నూల్, వనపర్తి నియోజకవర్గ బూత్‌లెవల్ ఏజెంట్ల శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలను వివరించారు. మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత బూత్ లెవల్ ఏజెంట్లదేనన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, మేఘారెడ్డి పాల్గొన్నారు.